నా పద్యాలుగో టం-మొట్టమొదటగా-అసలు నాకు ప్రేమంటే ఏమిటో తెలీని, అర్థం చేసుకో లేని వయసులో ప్రే మలేఖ అందుకున్నాను. అప్పట్లో నేనూ, ప్రమీల, సుజాత, లక్ష్మి, శ్రీలత, ప్రవీణ్, మధుసూ న్, కిరణ్ మేమం తా మంచి స్నేహితులం. ఆ వయసులో ఒకళ్ళకోసం మరొ కళ్ళం ఏ పనిలోనైన ఏ విషయంలోనైనా అందరికీ భాగస్వామ్యం ఉండాలని తెగ తాపత్రయపడే వాళ్లం.


మనిషికి వయసు పెరి కొద్దీ ఫ్రెండ్ సర్కిల్ తోపాటూ ఆలోచనా విధానం చిన్నదై మనిషిని సంకుచితంగానూ, స్వార్థప త్వంగానూ ఆలోచింప స్తాయనుకుంటా. అందుకేనేమో, ఉన్నతిలోకొస్తున్న మనిషి కేవలం తనకవసరమైన వాళ్లతోనే సంబంధాలు కలిగి ఉం టాడు.

# ప్రేమలో థ్రిల్

ఓ రోజు సాయంకాలం స్కూ ల్ నుంచి ఇంటికెళు తున్నప్పుడు ప్రవీణ్ వచ్చి నా ఎ దురుగా నిలబడ్డాడు. వాడి చొక్కా అంతా మట్టి అంటు కుని ఉంది. బహుశా

చె ప్పాలి'' అని.

వా డు నాకు చెప్పే విషయం ఏమిటో నాకర్థం కాలే దు. ఆ మాటే అడిగాను ''దేని గురించి?''



''ఏం లెటరు?'' నేనడగబోయేటంతలోనే వాడు జేబు లోంచి ఓ పేపరు తీసి నా చేతికిచ్చాడు.

''ఇంటికెళ్లాక ఎవరూ చూడనపుడు అందులో ఏం రాసుందో చదువు''

వా డేం చెబుతు న్నాడో, ఎందుకు చెబు తున్నాడో అస లందులో

ఏం రాసుందో నాకేమీ అర్థంకాలేదు.

ప్రేమనేది ఒకటుందని తెలిస్తే దాని గురించి ఆలో చించేదాన్ని. సినిమాల్లో అపుడపుడూ చూశాను ఇలాటి దృశ్యాల్ని. 'వీడు నా క్లోజ్ ఫ్రెండ్. వీడు నన్నెందుకు లవ్ చేస్తాడ్లే' అనే ఆలోచనే తప్ప 'వీడు నన్ను లవ్ చేస్తున్నాడ'ని ఎలా అనుకోగలను? ''ముందు నువ్వా ఉత్తరం చదువ్. దాని గురించి తర్వాత మాట్లాడుకుందాంగానీ'' అంటూ నా జవా బుకోసం ఎదురుచూడకుండా వీపుకి పుస్తకాల బ్యాగు తగిలించుకుని వాడు వెళ్లిపోయాడు షర్టుకు అంటిన దుమ్ము దులుపుకుంటూ.

ఆరోజు రాత్రి అమ్మా, నాన్నా, చెల్లీ నిద్రపో యాక నేను చదవుకుంటున్నట్టు నటిస్తూ పుస్త కాల మధ్యలో ఆ లెటరు పెట్టుకుని రహస్యంగా, భయంగా, ఆత్రుతగా, సందిగ్ధంగా చదివాను. ఏదో అర్థంకాని భావం.

మర్నాడు లంచ్‌బ్రేక్‌లో వాడ్ని ఒక పక్కగా పిలిచి చుట్టూ చూసి ఎవరూ లేరని నిర్ధా రించుకున్న తర్వాత మెల్లిగా అడిగాను. ''నిజం చెప్పు. ఆ లెటరు ఎవర్రాయిమ న్నారు? అంత పెద్ద పెద్ద పదాలు నీకెలా తెల్సు?'' ''నిజంగా.. నేనే రాశాను'' నెత్తిమీద చెయ్యి పెట్టి ''ఒట్టు'' అని కూడా అన్నాడు. ఎవరూ చెప్పలేదని కూడా వాదిం చాడు. వాడు చెప్పిందంతా విని నా ఆఖరు అస్త్రాన్ని ప్రయోగించాను నాకు తెల్సు దీనికిక తిరుగులేదని.

**అడల్ట్స్ ఓన్లీ కథ! A**

''నేను కాళ్లకు పారాణి పెట్ట ోగా నువ్వెప్పుడైనా చూశావా? నా చెవి దుద్దులు అ దంగా ఊగుతుంటే అది చూస్తూ నువ్వు పరవశం పోతావా? నా కాళ్ల పారాణి కావాలనీ నన్ను తాకా నీ ఉందా? అసలు నేనెప్పుడైనా పారాణి పెట్టుకున నా? నిజం చెప్పరా ఎక్కడ చూసి రాశావ్?''

వాడు తెల్లమొహం వేశాడు.

''మొన్న టీవీలో సినిమాలో గాశాను. అందులో హీరోహీరోయిన్‌కి అచ్చు ఇలాగే రాస్తాడు తెలుసా?''

నాకు నవ్వొచ్చింది. లవ్‌లెటర్ రాయడం కూడా చేతగాని వాడి అమాయకత్వా కిగానీ, కనీసం ఏ రాస్తున్నానన్న ఆలోచన కూడా కపోయినందుగ్గానీ కాదు. ఎందుకో నవ్వొచ్చింది. ఉ కి రీజనింగ్ లేదు. మనసుకి ఇంకో పక్క చాలా ంతోషంగా అన్పించింది. విచిత్రంగా దీనికీ రీజనిం లేదు.

ఒక వ్యక్తి మనల్ని ప్రేమిస్తున్నా ని చెబితే ఆ వ్యక్తి మనకూ నచ్చితే మనం కూడా ళ్లను ప్రేమించడం మొదలుపెడతాం. నేనూ ప్రవీ ప్రేమించి ఉండే దాన్నేమో ఆ తర్వాత సంవత్స ం వాళ్ల నాన్నకు ట్రాన్స్‌ఫర్ అయ్యి వేరే ఊరు వెళ్ల పోయి ఉంటే.

వాడెళ్లిపోతుంటే నాకేం బాధని చలేదు. ఏ ఫీలింగూ లేదు. అస బాధపడాలని తెలిసేటంత మెచ రిటీ కూడా లేదు నాకు. వాడ్ని రెండోరోజునే మా హెడ్ మాస్టర్ రమ్మాయి- మా క్లాస్‌మేట్ 'సందీ మా సర్కిల్‌లోకి వచ్చి ప్రవీణ్ ప్లేస్ రీప్లేస్ చేసింది. ఆ సర్కిలే ట అయ్యేవరకూ కొనసాగింది.

టెన్త్ పరీక్షల రిజల్టు వచ్చి ఎవ వారు విడిపోయి కాలేజీలో జాయి కాబోతున్నప్పుడు కూడా నా బాధనిపించలేదు. 'బాధపడి ప్రయో జనేముంది?' అనుకునేటంత బ్రా థింకింగ్ కూడా నాకు లేదు. కా పోతే-లక్ష్మిని విడిచి వెళ్తున్నందు కొంచెం బాధనిపించింది. అన్ని సం త్సరాలూ నా బాధనైనా, సంతో న్నయినా దానితోనే ఎక్కువ చెప్పుకునేదాన్ని. దాని దగ్గర నాక ప్రైవసీ లేదు. అది రెండ్రోజులా మూడోరోజు నుంచీ మళ్లీ మాము లే. కాలేజీలో చేరబోతున్నానన్న సంతోషం ఈ బాధను డామినేట్ చేసింది.

ఇంటర్ పూర్తయ్యి డిగ్రీలో చేరి రెండో సంవత్సరంలో నాకు పరి యమయ్యాడు- రమేష్‌చంద్ర అతడు కాలేజీలో నాకంటే ఒక సంవ త్సరం సీనియర్.

రెండు నెలల కాలంలోనే మ స్నే ం గాఢంగా మారింది. ఆ వయసులో ఎదుటి మని షి నుంచి ఒక చిన్న గుర్తింపే అవతలి వ్యక్తిమీద మం చి అభిమానం పెంచుకునేట్లు చేస్తుంది. మా క్లాస్ అమ్మాయిలూ, సీనియర్‌లూ అబ్బాయిల వెనక బైక్‌లో కూర్చునీ, కొంతమంది భుజాలమీద చేతులే సుకునీ తిరిగేవాళ్లు. అంత చనువు నేను రమేష్‌చంద్రకి వ్వలేదు. అసలలా తిరగడం నాకూ నచ్చేది కాదు. అదీ క వాళ్లంతా ప్రేమికులు. కాకపోతే- వాళ్లంతా పెళ్లి చేసుకుంటారా లేదా అన్నది వేరే విషయం. ఇత డు నాకు కేవలం స్నేహితుడు మాత్రమే. అప్పటికే ఒక సారి ఆలోచించేదాన్ని ప్రేమ, స్నేహం ఏ పాయింట్ దగ్గర విడిపోతాయోనని. సమాధానం దొ క స్నేహమేనని మనసుకు సర్దిచెప్పుకునే దాన్ని!

రమేష్‌చంద్రకు సాహిత్యం, సంగీతం, చిత్రలేఖనం, స్పోర్ట్స్, జనరల్ నాలెడ్జ్ అన్నిటిలోనూ ప్రవేశం ఉంది. వ్యాసరచన పోటీల్లోనూ, వక్తృత్వపు పోటీల్లోనూ అతడు ఎన్నో ప్రైజులు గెల్చుకున్నాడు. అంత మేధావైనా అతడెపుడూ నా సమక్షంలో ఎక్కువగా మాట్లాడేవాడు కాదు. సాధారణంగానే ప్రవర్తించే వాడు. మౌనంగా నన్నూ, నా వాళ్లనూ చూస్తూ కూర్చునేవాడు. మొదట్లో ఇతడో పెద్ద బోర్ చేది రాను రానూ అదే ఇష్టమయ్యేది. అప్పుడప్పు అతడ్ని ఎగతాళి కూడా చేసేదాన్ని ''మేధావు ఎక్కువగా మాట్లాడరట. నిన్ను చూస్తే నిజమే స్తుంది'' అని.

దానికి అతడు నవ్వేవాడు తప్ప సమాధానమి వాడు కాదు. అబ్బాయిలకి అమ్మాయిల్ని పడేయ లంటే కొన్ని కొన్ని టెక్నిక్కులు ఎవరూ నేర్పకుండా వస్తాయి. వాళ్లనే గమనిస్తూ ఉండటం, తను గమని న్నట్టు వాళ్లకు తెలిసేలా ప్రవర్తించడం వాటిలో కొన్ని నుకుంటా!

అప్పుడప్పుడే ఒక వ్యక్తిత్వం అంటూ వచ్చి స్వత త్రంగా ఆలోచించగలగడం అలవాటయ్యింది నాకు. ఓసారి వెనక్కి తిరిగి చూసుకుంటే నాకే వింతగా అని స్తుంది. రమేష్‌చంద్రతో అతి తక్కువ సమయంలో అంత గాఢమైన మైత్రిలో ఎలా పడగలిగానో తల్చు కుంటుంటే చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుండేది.

ఆ సమయంలోనే- ఓరోజు రాత్రి చెల్లికి సబ్జెక్టుల వచ్చిన డౌటును క్లియర్ చేస్తుంటే అమ్మానాన్న పక్క గదిలో కూర్చుని నా గురించి చర్చించుకోవడం నాకు

''కొంతమంది కుర్రాళ్లు పుట్టుకతో వృద్ధులు'' అన్నాడో క . నిజమే... మనసుకీ, వయసుకీ సంబంధం లేదు. చురుకుగా, చలాకీగా వున్నవారిని వృద్ధాప్యం దరిచేరదు. రోజులు గడుస్తున్న కొద్దీ ముసలి తనం మీద పడిపోతుందని విచారించనవసరం లేదు. ఎప్పుడూ ఏదో ఒక పనిలోపడి మునిగి తేలుతూ, కొత్త విషయాలని తెలుసుకోవాలనే జిజ్ఞాసను పెంచుకుంటూ, రోజూ ఎదురయ్యే సమస్యలకు కృంగిపోకుండా, స్థిమితంగా, ధైర్యంగా ఎదుర్కొంటూ జీవితాన్ని గడిపే వారికి వృద్ధాప్యం లేదు- రాదు!

## [illegible] లేదు

70 సంవత్సరాల వయసులో వుండే వృద్ధుడు 18 సంవత్సరాల యువకుడిలా ప్రవర్తించలేడు. కానీ కొత్త కొత్త విషయాలను తెలుసుకుందామనే అభిలాష, కొత్త సంగతులను నేర్చుకోవాలనే కోరిక, చిన్నప్పటి కంటే పెద్దతనం లోనే తీవ్రంగా వుంటుంది. ఏ వయసు వారైనా ఎప్పుడూ ఏదో ఒక వ్యాపకం పెట్టుకోవడం చాలా అవసరం. నిజానికి వృద్ధాప్యం వయసు వల్ల రాదు. జీవితంలో ఇక అభివృద్ధి, పెరుగుదల వుండదనుకున్నప్పుడు, పట్టుదల, సాహసంతో సాధించవలసిన లక్ష్యం ఏదీ లేదనుకున్నప్పుడు, జీవితంపై విరక్తి కలిగినప్పుడు... ఆ వ్యక్తికి వృద్ధాప్యం ప్రారంభమవుతుంది. ఈ సమయంలోనే ఆదుకునేవారు, నా అనేవారు ఎవ్వరూ లేక నిర్లక్ష్యానికి గురవుతున్నామనే భావన పెరుగుతుంది. అందుకే కొత్తపనులతో, కొత్త పథకాలతో వ్యక్తిగత జీవితాన్ని బిజీగా గడిపితే, అనవసర ఆలోచనలు రాకుండా వుంటాయి.



పరిస్థితులను మనం ఎంతమాత్రం మార్చలేం. కానీ పరిస్థితులకు అనుగుణంగా మన వైఖరిని మార్చుకోగలం. ఎలాంటి పరిస్థితిలోనైనా, వయసు మీద పడుతున్న కొద్దీ హుందాగా వుండడం అలవరచుకోవాలి. మానసికంగా కృంగిపోవడం ఏ వయసులోనైనా పనికిరాదు. ఇవన్నీ పాటిస్తే, వృద్ధాప్యం మీరు రమ్మన్నా మీ దగ్గరికి రాదు. మీరెప్పుడూ యువకులుగానే వుండిపోతారు!

-జి.ఎస్.

విన్పిస్తూనే ఉండి. చెల్లి కూడా చెవులు రిక్కించి వింటుందే నాకంటే ఎక్కువ ఆత్రుతగా ఉన్నట్టుంది.

నాన్న అంటున్నాడు 'పెద్దదానికి తొందరలోనే పెళ్ళి చేసేస్తానని'. చెల్లి అది విని కళ్ళెగరేసింది నవ్వుతూ. నేను దానివైపు కోపంగా చూశాను.

అమ్మ సర్దిచెబుతోంది. ఇంకో సంవత్సరం ఆగితే నా డిగ్రీ అయిపోతుందనీ ఇంతలో మా బావ చదువు కూడా పూర్తవుతుందనీ ఇప్పుడే ఏమిటంత అర్జంటు... అదీగాక నాకు ఉద్యోగం చెయ్యాలని కోరికగా ఉన్నట్టు కూడా చెప్పింది.

నాన్నేదో గొణుక్కుంటున్నాడు. "ఏం పెళ్ళైన తర్వాత చదువుకోకూడదా? ఉద్యోగం చేసుకోకూడదా? అలా ఎంతమంది చెయ్యడం లేదూ?" అని. కళ్ళ ముందు ఎదిగిన కూతుర్లు తిరుగుతూ ఉంటే ఏ తండ్రి మాత్రం తన బాధ్యతను గుర్తు చేసుకోడు?

బావ అంటే మా అత్త కొడుకు పట్నంలో మంచి చదువే చదువుతున్నాడు. అందంగా ఉంటాడు. ఎప్పుడైనా ఊరికి వస్తే నావైపు ఆరాధనాపూర్వకంగా చూసే ఆ చూపే గుర్తొచ్చింది. 'నువ్వంటే నాకిష్టం' అన్న ఆ కళ్ళల్లోని శ్లేష అతడి అభిప్రాయాన్ని నాకు చెప్పకనే చెప్పేవి.

అదే నేను మొట్టమొదటిసారిగా మా బావ గురించీ, అతడి పర్సనల్ విషయాల గురించి ఇంత ఎక్కువసేపు ఆలోచించింది. విచిత్రం ఏంటంటే, బావ కూడా ఎక్కువగా మాట్లాడటం నేనెప్పుడూ చూళ్ళేదు, కొంపదీసి బావ కూడా మేధావి కాదుగదా!!

రెండు నెలల తర్వాత ఫైనలియర్ ఎగ్జామ్స్ రాసి రమేష్‌చంద్ర వెళ్ళిపోయాడు. కాలేజ్ లోంచి ఆ తర్వాత నా జీవితంలోంచీ. విచిత్రం ఏంటంటే- అప్పటి నుంచి ఇప్పటివరకూ అసలు అతడికి సంబంధించిన ఊహే, నా మదిలో మెదలలేదు. అసలతడొకడు ఉన్నాడనే విషయమే నాకు గుర్తు లేదు.

★★★

"నా పేరు గాంధీ. మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ" నవ్వుతూ అన్నాడతడు.

"అంటే నిజంగా మీరు చనిపోకుండానే చనిపోయినట్టు అబద్ధం చెప్పారన్నమాట" నవ్వుతూనే అతడన్న దానికి రిటార్టిచ్చాను.

"లేదు మీరు పొరబాటు పడుతున్నారు. 1948లో గాడ్సే నన్ను చంపేశాక మళ్ళీ ఈ భూమ్మీద పుట్టనే కూడదనుకున్నాను. కానీ ఈమధ్య బ్యాంకుల్లో కూడా స్కాములు జరుగుతున్నాయనీ, దేశ ప్రజ లందరికీ నా అవసరం ఇంకా ఉందనీ దేవుడు చెప్పి ఒప్పించ ప్రయత్నించాడు. అప్పటికీ విన్లేదు. చివరగా 'నీ వంద కోట్ల మనుమలు, మనవరాళ్ళు' అంటూ సెంటిమెంట్‌తో కొట్టాడు. అపుడు ఆ దెబ్బతో ఒప్పుకున్నాను. అందుకే మీ ముందున్నాను ఇపుడు"

ఆ మాట విని నేను నవ్వాను. నేను నవ్వినంతసేపూ అతడు మౌనంగా ఉండి తర్వాత అన్నాడు "ఈరోజు నేనో కొత్త విషయం తెలుసుకున్నాను" అని.

"కొత్త విషయం అంటే మీరు కొత్తగా కనుగొన్నదా లేక ఇంతకుముందు ఉన్నదే మీరు కొత్తగా తెలుసుకున్నారా? అయినా ఏమిటా విషయం?" అడిగాను.

"మీకు కూడా నవ్వడం చేతనవునన్న విషయం గత వారం రోజుల్నుంచీ గమనిస్తున్నాను. ఇంతవరకూ ఎవరితో క్లోజ్‌గా మాట్లాడటంగానీ, నవ్వడంగానీ చెయ్యడం చూడని మిమ్మల్ని ఈరోజు ఇలా అంటే. .మరది కొత్తే కదా?"

"అంటే వచ్చిన వారం రోజుల్నుంచీ నన్ను రహస్యంగా అబ్జర్వ్ చేస్తున్నారన్నమాట. ఉండండి. మా ఆయనతో చెప్పి మిమ్మల్నీ.." అంటూ "అది సరే ఓ విషయం అడుగుతాను చెబుతారా. అదీ మీరేమీ అనుకోనంటేనే సుమా" అన్నాను.

"మేమేమీ అనుకోము. మీ సందేహమేమిటో చెప్పండి. తీర్చుటకు ప్రయత్నించెదము" గుండె ల్నిండా గాలి పీల్చుకుని కుర్చీనే సింహాసనంగా నిటారుగా కూర్చుని చేతికింద బ్యాంక్ లెడ్జర్ పుస్తకం పెట్టుకుని ఠీవిగా ఎన్టీఆర్ దుర్యోధనుడి గెటప్ కోసం చెప్పినట్టు చెప్పాడు.

నేను నవ్వుతూనే అడిగాను. "అసలు మీకు గాంధీ అనే పేరు ఎందుకు పెట్టారు. దీనివల్ల మీరెదుర్కొన్న అనుభవాలేవీ- ముఖ్యంగా చెడు అనుభవాలు?"

"దానికో కథుంది. వీలైనప్పుడు చెబుతా. అంతవరకూ సస్పెన్స్"

సాయంకాలం ఇంటికెళ్ళాక కూడా అతడన్న మాటలే చెవిలో మారుమ్రోగుతున్నాయి. గాంధీ వారం రోజుల క్రితమే ఈ బ్రాంచ్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యాడు. ఇన్ని రోజులూ నేను కూడా అతణ్ణి పెద్దగా గమనించలేదు. ఈరోజే తెల్సింది అతడు జోవియల్‌గా, ఫ్రెండ్లీగా ఉంటాడనీ. అయితే నాకు విచిత్రం అన్పించిన విషయం ఏంటంటే- నేనందంగా ఉంటాను. కానీ నాకంటే బ్యాంక్‌లో ఉండే మా కొలీగ్ మధువని ఇంకా అందంగా ఉంటుంది. మరి ఆమెను పరిచయం చేసుకుని మాట్లాడవచ్చుగదా. నాతోనే ఎందుకు మాట్లాడుతున్నాడు?

రోజు ఇంటికెళ్ళిన వెంటనే పాపకు పాలు పట్టే నేను ఈరోజు ఆ విషయమే మర్చిపోయాను గాంధీ ఆలోచనలతో. అది గుక్క తిప్పుకోకుండా ఆకలితో ఏడుస్తున్నప్పుడు గుర్తొచ్చింది దానికీ రోజూ అసలు పాలుపట్టని విషయం. ఆరోజు రాత్రి నేను మూడీగా ఉన్నాను. ఏ పనీ చెయ్యబుద్ధవలేదు. నా మూడీనెస్‌ను బావ కూడా అర్థం చేసుకున్నాడు. అందుకే నాకేమీ విసుగు తెప్పించలేదు. బావలో నాకు నచ్చే గుణం అదే. ఎదుటి మనిషిని అర్థం చేసుకుని ఎదుటివాళ్ళ ప్రవర్తనకు అనుకూలంగా తన ప్రవర్తనను మార్చుకుంటాడు.

ఆ తర్వాత రోజు మధ్యాహ్నం వరకూ జరిగిన ట్రాన్సాక్షన్స్ అన్నిటికీ వోచర్ పాస్ చేసి లంచ్ చేసి తీరిగ్గా కూర్చున్నాను ఏదో ఆలోచిస్తూ.

అప్పుడొచ్చాడతడు. వచ్చి కుర్చీలాక్కుని కూర్చుంటూ ఉపోద్ఘాతమేమీ లేకుండా చెప్పడం మొదలు పెట్టాడు.

"1857లో సిపాయిల తిరుగుబాటు సమయంలో ఝాన్సీ లక్ష్మీబాయి మీరట్‌లో మొట్టమొదటగా ఆంగ్లేయులపైన సమరశంఖం పూరించినప్పుడు..." అతడి మాటల్ని మధ్యలోనే ఆపుచేస్తూ "ఏమిటీ ఈరోజు చరిత్ర పాఠం చెబుతున్నారూ ఉపోద్ఘాతమేమీ లేకుండా" అన్నాను.

"ఇది చరిత్ర పాఠం కాదు. నిన్న మీరడిగారు కదా గాంధీ అనే పేరు ఎందుకు పెట్టుకున్నారు అనీ దాని వెనక ఉన్న చరిత్ర ఇది. తెల్సుకోవాలని ఉందని చెప్పారుగదా. అందుకే చెబుతున్నా"

"అంత చిన్న విషయం వెనక ఇంత పెద్ద చరిత్ర దాగి ఉందని ఊహించగలిగి ఉంటే అసలడిగేదాన్నే కాదులెండి. వద్దులే. వినే ఓపిక లేదు" భయం నటిస్తూ అన్నాను.


"మరి రెండో ప్రశ్నకు సమాధానం?"

"దానికీ అంత పెద్ద చరిత్ర లేకపోతే చెప్పొచ్చు. వినగలం"

"అయితే వినండి" అంటూ చెప్పడం మొదలుపెట్టాడు. "చిన్నప్పుడయితే క్లాసులో వాళ్ళంతా చొక్కా ఎత్తి నడుం దగ్గర చూసేవాళ్ళు గడియారం ఉందేమోనని. 'గాంధీగాడు గాంధీగాడు' అనే వాళ్ళంతా. అదే మిత్రా అంటే 'గాంధీ గాడ్ (దేవుడు) రా గాంధీగాడు కాదు' అనేవాళ్ళు. కాలేజీలోనూ, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ల సమ్మెలోనూ రేయ్‌గాంధీని తీసుకురండిరా. సమ్మెను శాంతియుతంగా చేసి మన విజయానికి కృషిచేస్తాడు అనేవాళ్ళు" అన్నాడు.

సాయంత్రం ఇంటికెళ్ళి స్నానం చేసి బట్టలు మార్చుకుని చంటిదానికి పాలిచ్చి ఆ తర్వాత అన్నం వండాను. ఖాళీగా ఉన్న మనసు మళ్ళీ గాంధీ దగ్గరకే వెళ్ళి ఆగింది.

రాత్రి ఎనిమిదయ్యింది. చంటిది నిద్రపోయింది. ఆరోజు టీవీ చూడాలని కూడా అన్పించలేదు. నా ఆలోచనలు గతంలోకి జారుకున్నాయి. నా చిన్నప్పుడు ప్రవీణ్ నాకు లెటరిచ్చినపుడూ, కాలేజీలో రమేష్ చంద్ర పరిచయం గుర్తొచ్చాయి. ఆ వయ



సులో నాకు ఏ విషయమూ ుచ్చితంగా తెలీదు. స్వతంత్రంగా ఆలోచించగలిగే మెచ్యూరిటీ కూడా రాలేదు. ఆ టైంలో అది ప్రేమ , ఆకర్షణో తెలీదు గాబట్టి వాళ్ల గురించి కొన్నాళ ఆలోచించినమాట వాస్తవమే. కానీ ఈ వయసులో ద్దరు వివాహితులైన ఆడ మగల మధ్య పరిచయం ఓ రైతే అది 'అడల్ట్రీ'కి దారితీస్తుందని నాకు తెల్సు. ంత వయసొచ్చాక, పిల్లలు పుట్టిన తర్వాత కూడా సె ందుకు వేరే మగాళ్ల గురించి ఆలోచిస్తున్నాను? ానసిక వ్యభిచారం తప్పుకదూ? ఇవన్నీ నాకిష్టమై ఫర్వాలేదు. ఇష్టంలే నప్పుడు ఎలా సంతోషంగా ఆ ోచించగలం? ప్రవీణ్ ఇప్పుడెలా ఉండి ఉంటాడో? ఇ ుడెదురుపడితే...? గాంధీ నా గురించి ఆలోచిస ఉంటాడా? ఉంటే ఏమని ఆలోచిస్తూ ఉంటాడు?

రాత్రి ఎనిమిదిన్నర కావస్త ది. బావ ఎప్పుడొ చ్చాడో నేనూ గమనించలేదు. ్లాస్ విప్పుతూ బావ నాతో అన్నాడు ''ప్రణూ! నీకో గుడ్ న్యూస్ ఇవాళ''.

''ఏమిటి బావా అది?''

''రిజర్వ్ బ్యాంకుకు ఎన్‌రో ెంటుకు అప్లికేషన్ వేశాం నీకు తెల్సుకదా. ఈసా ి బ్యాంక్ ఆడిట్ మీ బ్రాంచ్ మా ఫర్మ్‌కొచ్చింది.''

ఆరోజు రాత్రి తొమ్మిదిన్న సమయంలో-బావ పక్కన పడుకున్నానేగానీ మ ు మనసులో లేదు. మెదడు నిండా ఆలోచనల ర వలే. నేను మూడీగా ఉండటానికి కారణం అడిగా బావ.

నేనడిగాను.

''బావా అసలు ప్రేమంటే ఏ ుటి?'' నేనతని వైపు చూళ్లేదు. నాకు తెల్సు ఈ ప్రశ్న విని అతని ముఖంలో మారే రంగుల గురించీ-ఉ ్పవించే ప్రశ్నార్థకాల గురించీ

బావ నవ్వాడు.

''పెళ్లై పిల్లలు పుట్టాక ఇప ి నీకా సందేహం అస లెందుకొచ్చింది?'' నవ్వుతూ అడిగాడు.

నేను మొత్తం చెప్పాను-ప్ర ీణ్ గురించీ, రమేష్ చంద్ర గురించీ, గాంధీ గురి చీ చెప్పి చివరగా అడి గాను. ''నాకు ఊహ తెలీ పుడంటే ఫర్వాలేదు. ఇపుడు కూడా నేనెందుకు ర్షణలకు లొంగుతు న్నాను? అసలు ప్రేమనేది ఈ వయసులో పుడు తుందా? ఇది ప్రేమే అయి దీని గమ్యం ఏంటో కూడా నాకు స్పష్టంగా తెల్సు ఈ చింద వందర ఆలోచనల నుండీ, ఎ వసరమైన విషయాల గురించీ నేనెలా ఎ ుటపడగ లను?''

ముందే చెప్పాగదా-బావ ర్థం చేసు కుంటాడని. అందుకే అం ఫ్రాంక్‌గా చెప్పాను. అంతా విన్నాకా బా చెప్పాడు.

''ఈ సమస్య నీ ఒక్కద ికే కాదు. చాలామందికి ఎదురయ్యేద ఆపోజిట్ సెక్స్‌లో ఉండే ఇబ్బందే అ ఏమీ తెలి యని వయసులో ర్షణలకు లొంగడం, వాళ్ల గురించే ఎ లోచించడం అనే చాలా చిన్న విషయాలు. నాకన్నీ తెల్సు. నేను చేస్తున్నది కరెక్టే అని ఏ వయసుకా వయసులో అన్ని స్తుంది. కాలం గడుస్తున్న కొద్దీ ఉల్లిపొరల మాదిరి తన ఏర్పరచుకున్న అభిప్రాయాలు విడిపోతున్న ప్పుడు మనిషి వాటిని మార్చుకోవడానికి ప్రయత్ని స్తాడు. ఆ సమయంలోనే వాస్తవాలకీ, ఊహలకీ మధ్య సంఘర్షణ మొదలవుతుంది. ఆ ఘర్షణలో నిజాల్ని నమ్మలేక కొంతమంది వాటిని పక్కకు నెట్టేసి తమ అభిప్రాయాలకే విలువనిస్తూ, అందులోనే ఆనందం వెతుక్కుంటూ జీవనం సాగిస్తుంటారు.

ప్రేమనేది ఓ మహాసముద్రం లాంటిది. ఓ గ్లాసుడు నీళ్లు అందులోంచి ముంచుకుని 'ప్రేమంటే ఇదే. దీని గురించి నాకు మొత్తం తెల్సిపోయింది. ఇది నాకు మాత్రమే చెందుతుంది' అనుకోవడం మూర్ఖత్వం. అది అందరికీ చెందినదీ ఎన్నటికీ తరగనిది. అందుకే ప్రపంచంలో ఇంతమంది ప్రేమికులున్నారు.

ఈ ప్రపంచంలో ఇంతమంది ప్రేమికులుండటానికి కారణమేమిటనుకుంటున్నావ్? నిజంగా అది ప్రేమ కాదు. 'అవకాశం' అంతే! ఒకమ్మాయి ఒకర్ని ప్రేమి స్తుంది. సమాజపు నీతి నియమాలు లేకపోతే, అవకా శం దొరికితే మరో ఇద్దర్ని కూడా ప్రేమించగలుగు తుంది. అలా అని అదంతా కపట ప్రేమని కాదు. కాక పోతే వాళ్లల్లో తనకు నచ్చిన అంశాల్నిబట్టి వాళ్ల మీద ప్రేమశాతంలో మార్పొస్తుంది అంతే!

ఇన్ని కోట్లమంది దంపతుల్లో ఎంతమంది తమ భాగస్వామి పట్ల సంతోషంగా యిష్టంగా ఉన్నారో వేళ్ల మీద లెక్క పెట్టవచ్చు. దానికి కారణం-అవతలి వ్యక్తి మీద 'అసంతృప్తి' ఒక్కటే కారణం కాదు. అన్నీ ఉండి అన్నిటినీ అనుభవించిన తర్వాత మనసులేని దాని గురించి ఆలోచిస్తూ ఉంటుంది. ఆ ఆలోచ నల్లో-ఎప్పుడైనా తను కోరుకున్నది ఎదురయితే దాన్ని పొందడానికి మనసు ముందూ వెనుకా ఆలో చించదు. మనిషికి థ్రిల్ ఇచ్చినంత ఆనందం మరేదీ ఇవ్వదు.''

వంటిది నిద్రలోనే అటునుండి ఇటు తిరిగి పడు కుంది. దానికి దుప్పటి కప్పుతూ బావ చెబుతు న్నాడు. ''ఆకర్షణలకు లొంగడం సహజమే. అయితే మనం చేస్తున్న పనిని ఎనలైజ్ చేసుకునే కేపబిలిటీ వచ్చిం తర్వాత మనం చేస్తున్న తప్పొప్పులేవిటో ఎన లైజ్ చేసుకోవాలి. ఇంతకుముందు ప్రవర్తన-ఏ విషయం పట్ల-ఎలా ఉండేదో, ఇప్పుడెలా ఉంది అసలెలా ఉండాలో కూడా తెల్సుకోగలగాలి. ఎనలైజే షన్ ముఖ్యంగా ఇందుకే.

ఈరోజు నువ్వు గాంధీ గురించి ఆలోచిస్తున్నావ్. అతనిలోని స్పాంటేనిటీయో, తెలివితేటలో, మాట్లాడే తీరో, చాకచక్యమో నిన్ను ముగ్ధురాల్ని చేసి ఉండొచ్చు. రేపు మరెవరైనా నీకు ఎదురైతే అతడిలోని గుణాలు నచ్చితే అప్పుడు అతడి గురించీ ఆలోచి స్తావ్. కాకపోతే-యిలాంటివాటి వల్ల మన 'బేస్'ని మనం కోల్పోకూడదు.

ఇంకో విషయం-నేనెందుకు వేరేవాళ్ల గురించి ఆలో చిస్తున్నాను అనుకుని ఎక్కువగా దాని గురించే ఆలో చించి మనసు పాడుచేసుకోవద్దు.

దానికంటే ముఖ్యంగా-నీ ఖాళీ సమయాన్ని ఉప యోగించుకుని పదిమందీ నిన్ను గుర్తించేటట్లు చేసు కోవడమో, నీ తెలివిని పదిమంది పిల్లలకు పంచడమో చేసి చూడు. దానివల్ల నీమీద నీకే నమ్మకం పెరిగి ఎక్కడాలేని ఆత్మస్థైర్యం వస్తుంది. ఆ స్టేజికి వచ్చిన మనిషిని ఏ విషయమైనా ఎలాంటి సమయంలోనైనా బాధించదు. బాధ అనే పదం ఆ వ్యక్తి డిక్షనరీలోంచి తొలగింపబడుతుంది. ఇవన్నీ నా అభిప్రాయాలే సుమా! నీకు నచ్చితే ఫర్వాలేదు. నచ్చకపోతే నీకిష్ట మైన పద్ధతినే అనుసరించు.''

చెప్పడం ముగించాడు.

బావలో నాకు నచ్చే పాయింటు అదే. ఒక సమ స్యకు పరిష్కార మార్గాలు, దేన్ని ఫాలో అయితే నష్టా లేవో లాభాలేవో చెబుతాడు. సలహాలిచ్చి నిర్ణయం మనల్ని తీసుకోమంటాడు. ఓ మంచి నిర్వాహకుడైన వ్యక్తి చేసే పని అది. అందుకేనేమో బావ ఒక సక్సెస్ ఫుల్ చార్టర్డ్ అకౌంటెంట్ కాగలిగాడు.

పది నిమిషాల క్రితం విపరీతమైన ఆలోచనలతో మెదడంతా స్తబ్ధంగా ఉండేది. బావ చెప్పిన మాటల వల్ల నా సమస్యకు మరోకోణం ఏంటో తెలిసింది. ఇపుడే ఫీలింగూ, బాధా నాలో లేవు. మనసు తేలికప డినట్లయింది.

మనసు సంతోషపడినపుడూ శరీరానికీ దానిలో భాగం పంచడంలో తప్పేముంది? అందుకే-ఆ రోజు రాత్రి యాక్టివ్ పార్ట్ నేను తీసుకున్నాను.

నేను మరీ సంతోషంగా ఫీలయినప్పుడు ఇలానే ప్రవర్తిస్తాను.

★★★

తెల్లవారింది. ప్రపంచంతోపాటూ నా మన సులో గతం గుర్తు లేదు. అన్నీ కొత్త కొత్త ఆలోచనలే. అన్నీ భవిష్యత్తు గురించినవే. మనిషి బాధల్లో ఉన్నాడంటే గతం గురించి ఆలోచిస్తున్నాడన్నమాట. ఎందుకంటే-భవి ష్యత్తు గురించిన ఆలోచనల్లో మనిషికి ఆశా వాదం, ఆనందం రెండూ లభిస్తాయి!

నేనిపుడు సంతోషంగా ఉన్నాను-చాలా!

★

